బస్టాండు జనంతో కిటకిటలాడుతోంది. ఎటు చూసినా జనంతో కిక్కిరిసిపోయింది. బస్సుల ధ్వని, జనాలగోల, మధ్య మధ్య పాప్‌కార్న్... సార్... పాప్‌కార్న్, వాటర్ సార్... వాటర్... కూల్ వాటర్ అంటూ బేరగాళ్ల సందడి మధ్య ఒక్క మాటకూడా సరిగా వినిపించడంలేదు. నేను నిలబడ్డ జనాన్ని తోసుకొంటూ వెళ్లి, జనం తోపులాటలో నుండి తప్పించుకొని ఖాళీ బెంచీపై ఒక మూల కూర్చొని, నేను వెళ్లాల్సిన బస్సు కోసం చూస్తు



# కలర్ టి.వి.

న్నాను.

"కందుకూరు" బోర్డుతో బస్సు సిద్ధంగా ఉంది. ఆ బోర్డు చూడగానే పది సంవత్సరాల క్రితం జరిగిన మరచిపోలేని సంఘటన కళ్ల ముందు గిర్రున తిరిగింది.

నేను వ్యాపారరీత్యా కందుకూరు వెళ్లివచ్చే వాణ్ని. అప్పుడు రోజుకు ఒక్క ట్రిప్పు బస్సు సర్వీసు మాత్రమే ఉండేది. అది మిస్సయితే మళ్లీ వెళ్లాలంటే మరుసటి రోజు వరకు ఆగా ల్సిందే.

"నేనా రోజు కొంత లగేజీతో బస్టాండుకు వచ్చాను. అవి కలర్‌టీవీలు జనాలలోకి వచ్చి సందడి చేస్తున్న రోజులు. సీట్లు ఖాళీగా ఉండ డంతో లగేజి పక్కన పెట్టుకొని కూర్చున్నాను. కలర్‌టీవిలో వచ్చే మంచి ప్రోగ్రామ్స్ చూస్తూ, మైమరచిపోయి, హాలులో కూర్చుని సినిమా చూస్తున్న ఫీలింగుతో ఉన్నాను. కానీ నా ఈ కాలక్షేపానికి కరంటు పోవడంతో బ్రేకు పడ్డట్లై ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చాను.

"టైం చూస్తే నాలుగున్నర... బస్సు రెండు గంటలకే కదా! ఇంకా రాలేదేం" అని అడుగు తున్న నన్ను చూసి ఎంక్వయిరీ ఆఫీసరు కిసు క్కున నవ్వి "బస్సు వచ్చింది... వెళ్లింది" అని చెప్పడంతో తల తిరిగిపోయింది.

ఏం చేయాలో అర్థం కాలేదు. అయోమ యంలో పడ్డాను. మళ్లీ వెళ్లాలంటే రేపటి వరకూ ఆగవలసిందేకదా! నిరుత్సాహం, నిస్సత్తువ ఆవ హించి బెంచీపై కూలబడ్డాను. బస్సులు వచ్చి పోతున్నాయి.

రాత్రి పదిగంటలు...

బస్టాండు ఖాళీ అయింది. ఎక్స్‌ప్రెస్‌లు తప్ప మిగిలినవన్నీ బస్టాండు నుంచి డిపోకెళ్లిపో యాయి. బెంచీపై కూర్చొని కునికిపాట్లు పడుతు న్నాను - ఇంతలో లగేజి బ్యాగ్ పక్కన ఏదో శబ్దం వచ్చిందని చూశాను. "నా సీటు ఆక్రమిం చుకున్నావే అనే భావంతో... ఇదేమైనా హైదరా బాద్ సిటీ అనుకున్నావా? కబ్జాచేశావన్నట్లు నల్లకుక్క నావంక గుర్రున చూస్తోంది. నేనదిరి పడి లేచేసరికి నిద్ర తేలిపోయింది. అది దాని పర్మెనెంట్ సీటు మరి.

సెకండ్ షో సినిమా ఒదిలిపెట్టి గంటయిన ట్లుంది. రోడ్లు, బస్టాండు నిర్మానుష్యమైంది. ఇంతలో ఇద్దరు కానిస్టేబుల్స్ వచ్చి "లే...! ఇక్క డ ఎందుకున్నావు?..." ఏం పని?... నీ జేబులో ఎంతబరువు ఉందేంటీ? దొంగవా? రౌడీవా...? అంటూ అరగంట యక్షప్రశ్నలతో వాయించి, జేబు ఖాళీచేసారు. ఏమంటే...? 'పద!... స్టేష

జి. సత్తిరెడ్డి

మొదటి కథ




నుకి'అని గదమాయించారు.

నా జేబులో ఉన్నది తీసిచ్చేసి, బ్రతిమలాడి పంపించేశాను. నాకు ముచ్చెమటలు పోశాయి.

రాత్రి అన్నం తినక కడుపులో ఎలుకలు పరిగెత్తితే, దేహంపై దోమలదాడి భరతనాట్యం చేయించింది. తలనొప్పితో ఏదో చికాకుతో ఉండగానే ఇంతలో తెల్లారింది. ఇంతలో ఒకత నొచ్చి పక్కన కూర్చున్నాడు. ముఖం కడుక్కొని, టీత్రాగి వద్దామని రాత్రి పోలీసులకు ఇవ్వగా మిగిలిన చిల్లర తడుముకుంటూ నా లగేజి చూడండని చెప్పి బయటికెళ్లి టీ త్రాగివచ్చేసరికి నా లగేజి, ఆ అపరిచిత వ్యక్తీ కనిపించలేదు. స్టేషనంతా తిరిగి, అతని కోసం గాలించినా ఫలితం లేక నీరసంగా ఒక బెంచీపై కూర్చు న్నాను.

టీవీలో "చేతిలో డబ్బులు పోయెనే... జేబులు ఖాళీ ఆయెనే..." అని పాట వస్తుం టే, మరలా పొరపాటున టి.వి. కేసి చూసాను. కాని ఇప్పుడది విఠలాచార్య సిన్మాలో చిన్నప్పుడు చూసిన భూతాన్ని తలపించింది.

అప్పడే నిర్ణయించుకున్నా... ఇక టీవీ చూడొద్దని.

టైం భారంగా నడిచింది. లేవాలంటే సత్తువ లేదు. రాత్రి నిద్రలేదు. బెంచీమీంచి లేచిచూస్తే "భూమి గిర్రున తిరుగుతుంద"నేది నిజమని అప్పుడే తెలిసింది.

స్టేజి మీదికి బస్సువచ్చి ఆగింది. కంగారు గా చూసాను. కాదులే... మనది కాదు... నిన్న టి అనుభవం ఉందికదా! ఎటూ చూడకుండా బస్సుల బోర్డులకేసే చూస్తున్నాను. మా ఊరి బస్సు రాగానే చిన్నగా లేచి బస్సుకేసి నడచి ఎక్కి కూర్చొని మా ఊరు వెళ్లాను.

"ఇప్పటికీ కలర్ టీవీని చూస్తే నేననేమాట "అయ్యబాబోయ్!... కలర్ టీవీ."